31వ వసంతంలోకి

చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

గురువారం, సెప్టెంబర్ 10, 2026 | పేజీలు : 8

# కాళోజీ నారాయణ రావుకి ఘన నివాళి



**చురకలు విలేఖరి, కరీంనగర్, సెప్టెంబర్, 09 :** తెలంగాణ భాష, యాసకు ప్రత్యేకమైన ఔన్నత్యం, విశిష్టమైన గుర్తింపు ఉందని అల్ఫోర్స్ పాఠశాల నిర్వాహకులు డా. వి. వనజా నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ భాషా దినోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ భాష, యాస ద్వారానే ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సందేశాన్ని ప్రజల్లోకి కాళోజి నారాయణరావు స్ఫూర్తితో ఎంతో ప్రభావవంతంగా తీసుకెళ్లగలిగామని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ భాషలోని సరళత, సహజత్వం, సూటిదనం, ఆత్మీయత ప్రజలను ఉద్యమంతో అనుసంధానించడంలో, వారిని ఏక తాటపైకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ యాస, భాషలోని ప్రత్యేకత ఎంతోమందిని ఆకట్టుకోవడంతో పాటు ప్రేరణనిచ్చిందని, -మిగతా 2లో

# అప్రమత్తతే గణపతి రక్ష...!





**-ఉత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకుందాం**

**-వినాయక మండపాలు ఏర్పాటులో జాగ్రత్తలు పాటించాలి**

**-వినాయక విగ్రహాలు తరలింపులో అప్రమత్తంగా ఉండాలి**

**చురకలు విలేకరి, ఇబ్రహింపట్నం, సెప్టెంబర్ (09):** వినాయక నవరాత్రులు వచ్చాయంటే అందరిలో ఉత్సాహం నెలకొం టుంది. రోజు రోజుకు విగ్రహాల పరిమాణం పెరుగుతోం ది. ఈనేపథ్యంలో విగ్రహాల తరలింపులో నిర్వ హకులకు పలు ఇబ్బందు లు ఎదురవుతున్నా యి. కొన్ని సందర్భాల్లో ప్ర మాదాలు జరుగు తున్నాయి. గత సవత్సరం లో విగ్రహాలు విద్యుత్ తీగల కు తగిలి పలు వురు ప్రాణాలు కోల్పోయారు. మరి కొందరు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో విధ్యుత్ శాఖ అదికారులు, పోలిస్ శాఖ,రెవెన్యూ, మండల అభివృద్ధి అది కారులు మండపాల నిర్వాహ రులకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మం డలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,ఫకిర్ కోండాపుర్, యామ పుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, ఎర్రపుర్, అమ్మకపెట్, ఇబ్రహింప ట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో ఓక్కో గ్రామంలో దాదాపు 10 కి పైయిగ గణేష్ ఉత్సవకమిటిలు ఉన్నాయి. జిల్లా పరిదిలో సుమారు 5 వేల గణపతి విగ్రహలు ఎర్పాటు చేయ్యనున్నట్లు అంచన. నిర్వాహ కులు ఓక్కరిని మించి ఓక్కరు గణపతి ప్రతిమల పరిమితిని పెంచుకోని వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకుంటు న్నారు.ఈమేరకు జిల్లా అదికార యంత్రాం గం అదేశాను సారంగా మండల లోని అన్ని గ్రామలలో ,మండల కేంద్రంలో ఉత్సవ కమిటీలతో సమావేశాలు నిర్వహించి ఉత్సవ కమిటీ సభ్యులకు పలు సూచనలు అందజేశారు. సెప్టెంబర్ 14న జరుపుకునే వినాయక -మిగతా 2లో



## కాళోజి నారాయణరావు

# సేవలు చిరస్మరణీయం

### జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 9:** కాళోజి నారాయణరావు సేవలు చిరస్మరణీయమని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. బుధవారం ప్రజాకవి, తెలంగాణ వైతాళికుడు కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరై కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా సామాన్య ప్రజల సమస్యలను, సామాజిక రుగ్మతలను, అన్యాయాలను ఎత్తిచూపుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి తన కలం, గళం ద్వారా సామాజిక మార్పు కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతి, సంప్రదాయాలపై కాళోజికి అపారమైన అభిమానం ఉండేదని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తన రచనల్లో ప్రతిబింబిస్తూ, తెలంగాణ ఉద్యమానికి తన రచనలు మరియు పోరాటాల ద్వారా స్ఫూర్తిని అందించారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, మానవతా విలువల పరిరక్షణ కోసం కాళోజి నారాయణరావు జీవితాంతం పోరాడారన్నారు. ఆయన -మిగతా 2లో

# అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 9:** ఆర్టీసీ డ్రైవర్లు ప్రయాణికుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాదాల నివారణపై బుధవారం జగిత్యాల ఆర్టీసీ డిపోలో నిర్వహించిన ఆర్టీసీ డ్రైవర్ల అవగాహన సదస్సుకు ముఖ్య అతి థిగా హాజరైన జిల్లా ఎస్పీ డ్రైవర్లకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు వివిధ ప్రాంతాల కు రాకపోకలు సాగిస్తున్నారని, వారి సురక్షిత ప్రయాణం డ్రైవర్ల బాధ్యతపై ఆధారపడి ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని, -మిగతా 2లో






## ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల మేరకు

# పకడ్బందీగా నిర్వహించాలి

### నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 9 :** ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలని, నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం కల్లెడ, తకళ్లపెల్లి గ్రామాల్లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ ఫారాల్లో నమోదైన వివరాల్లో తప్పులను ఎలా సరిచేస్తున్నారు, ఇప్పటివరకు ఎంతమంది ఓటర్లకు నోటీసులు జారీ చేశారు, ఇంకా-మిగతా 2లో

## కాళోజీ నారాయణ రావుకి ఘన నివాళి

**మొదటి పేజీ తరువాయి.....** నేటికీ తెలంగాణ యాస తనదైన ప్రత్యేకతతో ప్రజల మనసులను ఆకట్టుకుంటోందని ఆయన అన్నారు. తెలంగాణ భాష కేవలం ఒక ప్రాంతీయ భాషా రూపం మాత్రమే కాదని, అది తెలంగాణ ప్రజల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, భావోద్వేగాలకు ప్రతిబింబం అని వివరించారు. వేడుకలలో భాగంగా తెలుగు భాష ఔన్నత్యాన్ని అన్ని విధాలుగా పరిరక్షిస్తున్న తెలుగు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి....** నోటీసులు పెండింగ్‌లో ఉన్నాయి, ఎన్ని కేసుల్లో సవరణలు పూర్తయ్యాయి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితాలో ఇంటిపేరు, ఓటరు పేరు, ఫొటో తదితర వివరాల్లో తేడాలు ఉన్నట్లయితే వాటిని నిబంధనల ప్రకారం సరిచేయాలని అధికారులకు సూచించారు. ఓటర్ల జాబితాలో అర్హత కలిగిన వారి పేర్లు తొలగిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఫొటోల్లో తప్పులు ఉంటే వాటిని సరిచేయడంతో పాటు, పేరు లేదా ఇంటిపేరులో మార్పులు అవసరమైతే సంబంధిత ఆధారాలను పరిశీలించి సవరణలు చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నోటీసులు జారీ చేసిన అనంతరం సంబంధిత ఓటర్లకు విచారణ నిర్వహిస్తున్నారా, ప్రతిరోజూ ఎంతమంది విచారణకు హాజరవుతున్నారు, వారి స్పందన ఎలా ఉందనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విచారణకు ఓటర్లు హాజరవుతున్న తీరు, ప్రజల స్పందనపై అధికారులు వివరించారు. విచారణ ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, నోటీసులు అందుకున్న ఓటర్లు విచారణకు హాజరవుతున్నారని తెలిపారు. అనంతరం కల్లెడ గ్రామంలో నిర్మిస్తున్న వివో భవనం, తకళ్లపెల్లి గ్రామం లో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనం, వివో భవనం పనులను ఆకస్మికంగా పరిశీలించి నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతం చేసి భవనాలను వినియోగం లోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్ షాదాబ్ హకీం, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, ఎంపిడివో రమాదేవి, స్థానిక నాయకులు, సూపర్ వైజర్లు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ నారాయణరావు సేవలు చిరస్మరణీయం

**మొదటి పేజీ తరువాయి....**రచనలు నేటికీ సమాజాన్ని ఆలోచింపజేస్తూ, ప్రజల్లో చైతన్యాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. కాళోజి ఆశయాలను, ఆయన చూపిన ప్రజాస్వామ్య స్ఫూర్తిని నేటి తరం ముందుకు తీసుకెళ్లాలన్నారు. తెలంగాణ భాష, సాహిత్యం, సంస్కృతి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ బి.ఎస్. లత, బి.రాజ గౌడ్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పనులను పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలి

### -అదనపు కలెక్టర్ బి.ఎస్.లత

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 9:** రీ సర్వే పనులను పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అధికారులను ఆదేశించారు. బుధవారం పెగడపల్లి మండలం లోని ల్యాగల మర్రి గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే, ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీసర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది, పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు.

# అప్రమత్తతే గణపతి రక్ష...!

**మొదటి పేజీ తరువాయి...** చవితి పండుగ నవరాత్రి ఉత్సవాలను ఆడంబరంగా జరుపుకోవాలని అధికారులు సూచి స్తున్నారు.

అధికారుల చర్యలు సిద్ధం .....

వినాయక నవరాత్రి ఉత్సవాలకు నగరం సిద్ధమవుతోంది. నిర్వాహకులు ముందుగానే గణనాథుల విగ్రహాలను మండపాలకు తరలిస్తున్నారు.ఈ క్రమంలోనే విగ్రహాల తరలింపులో వరుస విద్యుత్ ప్రమాదాలు అధికారులను ఉలికిపాటుకు గురిచేశాయి. దీంతో పోలీసు,విద్యుత్,రెవెన్యూ,మండపరిషత్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలకు గ్రామల వారిగా సిద్ధమయ్యారు. విగ్రహాల తరలింపు మార్గంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మలు, రహదారులపై గుంతలను గుర్తించి దిద్దుబాటు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.ఎక్కడ అవంచానియ సంఘటనలు జరగకుండా చుస్తున్నారు.

గణేష్ ఉత్సవ కమిటీ కి ముదస్తు సుచనలు..

గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించాలని పోలిస్ శాఖ కోరింది. గణేష్ మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీస్ శాఖ వారి అనుమతిని తీసుకోవాలని సూచించారు.గణేష్ మండపాల పోర్టల్‌లో ఆర్గనైజర్ల వివరాలను నమోదు చేసి లాగిన్ అవ్వాలని సూచించారు. ప్రతీ మండపానికి విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యుత్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు సూచించిన విధంగా విద్యుత్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. గణేష్ మండపాల వద్ద ఆర్గనైజర్లు విదిగా 11 రోజులు పాటు మండపాలలో ఉండాలి.గ్రామలలో 9 రోజులు,11 రోజులలో వినాయక నిమజ్జనాలు పూర్తి చేయాలి డిజెలు వాడె వారికి శిక్ష తప్పదని, ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు.వినాయక నిమజ్జనంలో అనుభవజ్ఞులైన వారు మాత్రమే పాల్గొని చెరువులలో నిమజ్జనం చేయాలని సూచనలు చేశారు. వినాయక మండపాలకు మద్యం సేవించి వెళ్లకూడదని ప్రజలకు సూచించారు. గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే సమిపం లోని పోలీస్ స్టెషన్ లేదా,100 కు సమాచారంఅందించాలన్నారు.

విగ్రహాల ఎత్తుని బట్టి రహదారి మార్గం నిర్ణయించుకోవాలి.

ఉత్సవాలలో ఎలాంటి ఇక్కట్లు రాకుండా విధ్యుత్ అదికారుల సుచనలు....

ఎక్కడైనా సమస్యలు ఉంటే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలి.

విద్యుత్తు శాఖ సిబ్బంది ద్వారానే కనెక్షన్లు తీసుకోవాలి.ఐఎస్ఐ మార్క్ ప్రామాణిక విద్యుత్తు తీగలే వాడాలి.మండప నిర్వాహకులు ప్రతిరోజు తప్పనిసరిగా తీగలను క్షుణ్నంగా పరిశీలించాలి.విద్యుత్ లైన్లకు కనీసం రెండు అడుగుల దూరం పాటించాలి. మెటల్ ప్రేమ్ లతో కూడిన డెకొరేషన్లను వీలైనంత వరకు తగ్గించాలి.మండపాలకు విద్యుత్ సరఫరా కనెక్షన్ కోసం సామాన్యులు స్తంబాలు ఎక్క వద్దు.విద్యుత్ సిబ్బంది ద్వారానే కనెక్షన్ పొందాలి.విద్యుత్తు తీగల నుంచి కనీసం 2అడుగుల దూరం పాటించాలని సూచించారు. తీగల్లో ప్రవహించే విద్యుత్తు సరఫరా ప్రభావం ఇండక్షన్ ఉంటుంది.ఐఎస్ఐ మార్క్ కలిగిన ప్రామాణిక విద్యుత్ వైర్లను మాత్రమే వాడాలి. ఏ లాంటి జాయింట్ వైర్లు వాడరాదు. తగినంత కెపాసిటీ కలిగిన ఎంసిబీ తప్పని సరిగా వాడాలి. ఇది విద్యుత్ ప్రమాదాల నుండి రక్షణ ఇస్తుంది.మండపాల్లో విద్యుత్ సంబంధిత పను లు చేసేటప్పుడు పరిసరాలను క్షుణ్ణంగా పరి శీలించాలి. విద్యుత్ వైర్లు, పోల్స్, ఇతర ప్రమాదకర విద్యుత్ పరికరాల నుండి పిల్లల్ని దూరంగా ఉండాలి.ఎవరికైనా విద్యుదాఘాతం తగిలితే వారి కి వెంటనే వైద్య సహాయం అందించి, ఆ ప్రమాదం గురించి దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలి.వైరింగ్ లో ఎక్కడైనా లీకేజీ ఉంటే, వర్షాలు కురిసినప్పుడు తేమ వలన విద్యు దాఘాతం తగిలే అవకాశమున్నది.మండపాల నిర్వాహకులు ప్రతి రోజు తప్పని సరిగా వైరింగ్ ను క్షుణ్ణంగా పరిశీలించాలి.విద్యుత్తు తీగలు తెగిపడినా, అత్యవసర పరిస్థితుల్లో 1912 కి గానీ, సమీపంలోని ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్‌కు గానీ తెలపాలని కోరారు.

నవరాత్రుల్లో పూర్తిగా ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం

వరప్రసాద్ – తహసీల్దార్, ఇబ్రహీంపట్నం

నవరాత్రి ఉత్సవాలను పర్యావరణ హితంగా నిర్వహించాలి, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలి, పూజా కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణ, ప్రసాదాల పంపిణీ, అలంకరణలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా మట్టి, కాగితం, వస్త్రం, ఆకులు, దోనెలు వంటి ప్రకృతి అనుకూల వస్తువులను,నవరాత్రి సందర్భంగా నిర్వహించే అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు, కవర్లు వాడకుండా పర్యావరణానికి హాని కలిగించని ప్రత్యామ్నాయాలను ఉపవస్తువులి. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించడమే కాకుండా ప్రజారోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది.నవరాత్రి ఉత్సవాలను భక్తి, శ్రద్ధతో పాటు పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా నిర్వహించి ఆదర్శంగా నిలుద్దాం.

ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

నవిన్ కుమార్ – ఎస్ ఐ ఇబ్రహీంపట్నం

వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణం లో ప్రశాంతంగా జరుపుకోవాలి. వినాయక మండపం ఏర్పాటు చేసుకునేవారు పోలీస్ వారు ఏర్పాటు చేసిన పోర్టల్ ద్వారా పర్మిషన్ తీసుకొవాలి. గ్రామాలలో మండపాలు ఏర్పాటు చేసుకునే సమయంలో వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూసుకొని మండపం నిర్మాణం చేయ్యాలి.మండపాల వద్ద ,నిమజ్జనం లో డీజే లు పెట్టడం నిషేధం.

విద్యుత్ అధికారుల సలహాలు తీసుకోవాలి

మధుసుధన్ – విద్యుత్ శాఖ డివిజన్ అధికారి మెట్ పల్లి

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకులను ఎర్పాటు చేసె ఉత్సవకమిటిల సభ్యులు సంబదిత విధ్యుత్ శాఖ అదికారులకు సమాచారం ఇచ్చి మండపాలకు విధ్యుత్ సౌకర్యం పొందాలి. తమ ఇష్టానుసారంగా కనెక్షన్లు తిసుకోని ప్రమాదం కోని తెచ్చుకోవద్దు.అందుబాటులో ఉన్న సిబ్బంది నీ ఆశ్రయించాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలి.

# అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి....** చిన్నపాటి నిర్లక్ష్యం కూడా భారీ ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందన్నారు. ప్రతి డ్రైవర్ రహదారి భద్రతను తన వ్యక్తిగత బాధ్యతగా భావించి విధులు నిర్వహించాలని సూచించారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, ప్రమాదకరంగా ఓవర్‌టేకింగ్ చేయడం వంటి వాటికి డ్రైవర్లు దూరంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులను సమయానికి గమ్యస్థానాలకు చేర్చాలనే ఉద్దేశంతో వేగంగా వాహనం నడపడం కంటే, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా మలుపులు, కూడళ్లు, వంతెనలు, రద్దీ ప్రాంతాలు, పాఠశాలలు, మార్కెట్లు, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించాలని సూచించారు. ఎదురుగా వచ్చే వాహనాలను గమనిస్తూ, తగినంత దూరం పాటిస్తూ ఓవర్‌టేకింగ్ చేయాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం వల్ల డ్రైవర్ దృష్టి రహదారి నుంచి మరలే అవకాశం ఉందని, ఒక్క క్షణం నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదానికి కారణమవుతుందని కావున డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించకపోవడం ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా పాటించాల్సిన నియమమని స్పష్టం చేశారు. ప్రతి డ్రైవర్ రహదారిపై ఇతర వాహనదారులు కూడా తప్పులు చేసే అవకాశం ఉందనే విషయాన్ని గుర్తుంచుకుని డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతిని పాటించాలని సూచించారు. ఇతర వాహనదారుల కదలికలను ముందుగానే అంచనా వేసి, అవసరమైన సమయంలో వేగాన్ని తగ్గించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్లు క్రమశిక్షణకు, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌కు ఆదర్శంగా నిలవాలని అన్నారు. డ్రైవర్ తీసుకునే ప్రతి నిర్ణయం ప్రయాణికుల జీవితాలపై ప్రభావం చూపుతుందని, అందువల్ల తొందరపాటు నిర్ణయాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యోగ నిర్వహణలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలకు తావులేకుండా, సురక్షితంగా విధులు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలిచిన ముగ్గురు ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శాలువాలతో సన్మానించి అభినందించారు.ఇతర డ్రైవర్లు కూడా వీరిని ఆదర్శంగా తీసుకుని ప్రమాదరహిత డ్రైవింగ్‌కు కట్టుబడి విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, డీటీఓ మహమ్మద్ సందాని,ఆర్టీసీ ఆర్.ఎం రాజు, డిప్యూటీ ఆర్.ఎం భూపతి రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, డిపో మేనేజర్లు రమేష్, మనోహర్, హరి, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్, ఆర్టీసీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై ఫిర్యాదు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 09 చురకలు :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కాంగ్రెస్‌కు చెందిన కొందరు నాయకులు, కార్యకర్తలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇబ్రహింపట్నం పోలీసు స్టేషన్ లో ఎస్ ఐ నవిన్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్ రెడ్డి మాట్లాడుతూ, రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలని, వ్యక్తిగత దూషణలు ప్రజాస్వామ్యానికి మంచివి కావని అన్నారు. కేసీఆర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి సురేష్ రెడ్డి, దొంతుల తుక్కారం, దోమకోండ చిన్న రాజన్న, బాయి లింగా రెడ్డి, తోకల శేఖర్, మీరా రాజేందర్, నేమూరి నరేష్, పాశం విపుల్ చంద్, తుటికుర్ల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపాలిటీలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 09 :** తెలంగాణ ప్రజాకవి ప్రముఖ తెలుగు రచయిత కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ వసంత తిరుమల, ఇంచార్జి కమిషనర్ టి. అరుణ్ కుమార్, వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, ఏఈ, ఆర్ఓ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ కోతలను నిరసిస్తూ రైతుల ధర్నా, రాస్తారోకో



**చురకలు ప్రతినిధి కోరుట్ల సెప్టెంబర్ 09 :** కోరుట్ల మున్సిపల్ పరిధిలోని ఎకిన్‌పూర్ గ్రామంలో విద్యుత్ కోతలను నిరసిస్తూ బుధవారం రైతులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ కనీసం 10 గంటలు కూడా విద్యుత్ అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు యూరియా కొరత, యాప్ సమస్యలు తదితర కారణాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులను ఆదుకునేందుకు కనీసం 12 గంటల పాటు నిరంతరాయంగా మూడు ఫేజ్‌ల విద్యుత్ సరఫరా చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, పుట్టుకపు నర్సారెడ్డి, అరికంటి సాగర్, గంగారెడ్డి, సురేష్‌రెడ్డి, జలంధర్, మల్లేషం, జగిలం లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కదిలిన కర్షకులు... సబ్‌స్టేషన్ ముట్టడి

**- విద్యుత్ సమస్యలపై రైతుల ఆందోళన**
**- సబ్‌స్టేషన్ ముందు బైఠాయింపు**
**-ఇబ్రహీంపట్నం ఏఈ సతీష్‌కు వినతి**



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ (09):** అప్రకటిత విద్యుత్ కోతలను నిరసిస్తూ తాము వేసిన పంటలకు నీరు అందించుకునేందుకు కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తూ కర్షకులు కదం తొక్కారు. తమ గ్రామాలకు విద్యుత్ అందించే సబ్ స్టేషన్ ముందు బుధవారం బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని కొజన్ కొత్తూరు, కేశపూర్ గ్రామాల రైతులు విద్యుత్ సమస్యల పరిష్కారం కోరుతూ ఇబ్రహీంపట్నం విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించి నిరసన చేపట్టారు. సుమారు 45 నిమిషాల పాటు సబ్‌స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు మాట్లాడుతూ వ్యవసాయానికి అందిస్తున్న విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, తక్కువ వోల్టేజ్ విధ్యుత్ హెచ్చుతగ్గుల కారణంగా మోటార్లు కాలిపోతున్నాయని ,సమస్యలపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సరైన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో సాగునీటి అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యుత్ సరఫరాను వెంటనే మెరుగుపరచాలని, ట్రాన్స్‌ఫార్మర్లు , లైన్లలో ఉన్న లోపాలను సరిచేయాలని, వోల్టేజ్ సమస్యల వల్ల మోటార్లు కాలిపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ రైతులు నినాదాలు చేశారు. విద్యుత్ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని రైతులు హెచ్చరించారు. రైతులు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఏఈ సతీష్‌కు వినతిపత్రం అందజేసి తమ సమస్యలను వివరించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఏఈ హామీ ఇచ్చారు. ఆందోళన విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకునేలా సూచించడంతో పాటు సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. దీంతో రైతులు తమ నిరసన కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ జయంతి వేడుకలు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (09):** తెలంగాణ సాహిత్యానికి విశిష్ట సేవలు అందించి, తన రచనల ద్వారా భాషా సంస్కృతులను ప్రజల్లో చైతన్యవంతం చేసిన ప్రజాకవి, తెలంగాణ కవితా పితామహుడు కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కాళోజీ సాహిత్య సేవలను, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను వక్తలు స్మరించుకున్నారు. ప్రజల సమస్యలను తన కలం ద్వారా ప్రతిబింబిస్తూ సమాజ చైతన్యానికి దోహదపడిన మహనీయుడు కాళోజీ అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో సీహెచ్ గణేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం, సెప్టెంబర్ (09):** వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని మెట్ పల్లి సీఐ సురేష్ బాబు అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై శాంతి కమిటీ సమావేశం ఎస్ ఐ నవిన్ కుమార్ నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐ సురేష్ బాబు అధ్యక్షత వహించగా, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో సీహెచ్ గణేష్, ఎస్ఐ నవీన్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ శ్రీరాముల సతీష్ లు పాల్గొన్నారు. వినాయక మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఉత్సవాలను భక్తి, శ్రద్ధలతో పాటు ప్రశాంత వాతావరణంలో నిర్వహించకోవలన్నారు. ప్రతి గ్రామంలో మండపాలు నిర్వహించేవారు ముందస్తు ఆన్లైన్ ద్వారా పోలీస్ పర్మిషన్ పొందాలన్నారు. మండపాల వద్ద డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగం నిషేధించబడిందని, అధిక శబ్ద కాలుష్యానికి దారితీసే చర్యలు తప్పవన్నారు. ఉత్సవాల సమయంలో గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలను వాడరాదనీ, అలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా మండప నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లన్నారు. గ్రామాల్లో పోలీసులుగా ఎప్పటికప్పుడు ఉంటుందని అత్యవసర సమయంలో 100 కు డయల్ చేయాలని సిఐ సురేష్ బాబు సూచించారు. నవరాత్రి ఉత్సవాల్లో పూర్తిగా ప్లాస్టిక్ ను నిషేధించాలని పూజా కార్యక్రమాలు మండప నిర్వహణ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆకు ప్లేట్లు స్టీల్ ప్లేట్లు వాడాలని, మట్టి గణపతులను పెట్టి పూజించి పర్యావరణాన్ని రక్షించాలని తాహసిల్దార్ వరప్రసాద్ సూచించారు.




## ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ (09):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని పకీర్ కొండాపూర్ గ్రామ ఎం.పి.యు.పి.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం పట్ల బుధవారం పాఠశాల ఆవరణలో గ్రామ ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రగతికి, పాఠశాల అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా విద్యారంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట రమేష్, పాఠశాల మాజీ ఎస్ఎంసీ చైర్మన్ సింగని మారుతి, ఉపాధ్యాయులు రశ్మిత, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల హక్కుల సాధన సభను విజయవంతం చేయాలి

### -ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షురాలు అరుణ



**జగిత్యాల, సెప్టెంబర్ 10 :** ప్రభుత్వ హామీల అమలు కోసం హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో గురువారం తల పెట్టిన 'ఛలో హైదరాబాద్' ఉద్యోగుల హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా నాల్గవ తర గతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు కే. అరుణ పిలుపునిచ్చారు.బుధవారం జగిత్యాలలో ఆమె మాట్లాడుతూ, టీజీఈజేఏసీ రాష్ట్ర నేతలు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస్ రావుల పిలుపు మేరకు జగిత్యాల జిల్లా జేఏసీ నేతలు నాగేందర్ రెడ్డి, రవిబాబు, అమరేందర్ రెడ్డి, వకీల్, తదితర నేతల ఆధ్వర్యంలో జిల్లా నుండి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు,టీచర్లు,పెన్షనర్లు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు హాజరు కావాలని కోరారు. జులై,2023 నుండి మెరుగైన ఫిట్మెంట్ తో 2వ పీఆర్సీ అమలు, పెండింగ్ లో ఉన్న 6 డీఏల విడుదల, కనీస పెన్షన్ రూ.2000కు పెంపు, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, ఎన్ఈహెచ్ఎస్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని అరుణ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉమ్మడి నారాయణ, కోశాధికారి చిర్ర సతీష్ కుమార్, సభ్యులు భాగ్య,మరియా,పిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొని జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, సెప్టెంబర్ 09 :-** కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రదాత కాళోజీ నారాయణరావు 114వ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గౌసూర్ రెహమాన్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు రచించిన 'నా గొడవ' పుస్తకం గురించి వివరించారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతికి కాళోజీ చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ భాషకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో కాళోజీ కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి గంగా ప్రసాద్, అధ్యాపకులు శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, డింగరి ప్రశాంత్, వందే, రాజు, రిరీష్, వసుధి, రాజశేఖర్‌తో పాటు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్గటూర్ ఉమ్మడి మండల సీనియర్ నాయకుడు చక్రపాణి మృతి

### -పలువురు నాయకుల సంతాపం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 09:** జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలం గోడిశ లపేట గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయ కుడు తంగళ్లపల్లి చక్రపాణి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళ వారం రాత్రి మృతిచెందారు. బిజెపి, బిఆర్ఎస్, పార్టీల మండల అధ్యక్షునిగా చురుకుగా పనిచేసి ఆయన నీటిసంఘం అధ్యక్షునిగా,మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా గొడిశలపేట గ్రామసర్పంచుగా సతీమణిని గెలిపించుకొని ప్రజలకు సేవలందించారు. మండల రాజకీయాల్లో కీలక నాయకుడిగా ఎదిగిన ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అహర్నిశలు కృషిచేశారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగిన నాయకుడిగా ఎదిగిన చక్రపాణి మరణ వార్తతో ఉమ్మడి వెల్గటూర్ మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు నాయకులు, బంధు మిత్రులు బుధవారం ఆయన అంత్యక్రియల్లో పెద్ద ఎత్తున పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఉమ్మడి వెల్గటూర్ మండలంలో రాజకీయంగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడు చక్రపాణిమరణం తీరనిలోటని వివిధ పార్టీల జిల్లా, మండల నాయకులు తమ సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుంటుంబానికి ప్రగాఢ సానుభూ తిని ప్రకటించారు.

## ముగిసిన ఎస్‌జీఎఫ్ఐ మండల స్థాయి క్రీడా పోటీలు

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ (9):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం తో ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.విశిష్ట అతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం ఎస్ ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు ఆటలకు దూరమవడం వల్ల శారీరక దృఢత్వాన్ని కోల్పోతున్నారని అన్నారు.



విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం సీఎం కప్, ఎస్‌జీఎఫ్ఐ వంటి క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. ఎంపీడీవో సీహెచ్ గణేష్ మాట్లాడుతూ గెలుపు, ఓటములు సహజమని, క్రీడల్లో పాల్గొనడమే గొప్ప విషయమని అన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో కూడా ప్రతిభ కనబర్చి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఎస్‌జీఎఫ్ఐ చైర్మన్, మండల విద్యాధికారి బందారి మధు మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగిన ఈ క్రీడా పోటీల్లో మండలంలోని తొమ్మిది పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఆరోగ్యవంతమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరమని, ఆటల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం సాధ్యమవుతుందన్నారు.ఈ పోటీల నిర్వహణకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెం బర్ 09 :- తెలంగాణ ప్రజాకవి, సాహితీవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు కాళో జీ నారాయణరావు జయంతి వేడుకలను మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో బుధవారం ఘనంగా నిర్వహిం చారు.జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ రైస్ ఉద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో కాళోజీ నారాయణరావు చిత్రప టానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్



నాయకులు మా ట్లాడుతూ కాళోజీ నారాయణరావు తన రచనలు, ఉద్య మాల ద్వారా ప్రజల్లో చైత న్యం తీసుకొచ్చారని అన్నారు. అన్యాయా న్ని ప్రశ్నిస్తూ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచిన మహనీయుడిగా ఆయన సేవల ను కొనియాడారు. తెలంగాణ భాష, సం స్కృతి, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.కాళోజీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, సేవాదళ్ జిల్లా అధ్యక్షు డు సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల సూరి, కౌన్సిలర్లు బత్తుల నరేష్, అజయ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షు డు పెంట ప్రణయ్, కాంగ్రెస్ నాయకులు బర్ల వంశీ, లవ్ కుమార్, మార్గం కిరణ్, శ్రీనివాసరావు, అందె మారుతి, వంగ వేణు, జాజాల రాజగోపాల్, కాసిఫ్, సైఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ అబద్ధపు ప్రచారం మానుకోవాలి

**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 09 :-** అబద్ధపు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మానుకోవాలని, తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైస్ ఉద్దీన్ హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఎమ్మెల్యే సంజయ్ ప్రశ్నించే ముందు, గత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తామని, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటో ప్రజలకు వివరించాలని అన్నారు.అధికారంలో ఉన్న సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం సరికాదని రైస్ ఉద్దీన్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు, నిరుద్యోగులు, దళితులు, మైనార్టీలు, బడుగు బలహీన



వర్గాలకు ఇచ్చిన హామీల అమలుపై ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు.మెట్పల్లి ప్రాంతంలోని వందలాది కుటుంబాలకు ఉపాధి కల్పించిన షుగర్ ఫ్యాక్టరీ మూతపడటంతో కార్మికులు, వారి కుటుంబాలు ఎదుర్కొన్న ఇబ్బందులకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఐదు రూపాయల భోజనం కార్యక్రమం పరిస్థితి ఏమిటో, కోరుట్లలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌ను ఎందుకు మూసివేశారో ఎమ్మెల్యే ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు కాలేదో ప్రజలకు వివరించిన తర్వాతే ప్రస్తుత ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే దృష్టి సారించాలని సూచించారు.కేసీఆర్ మెప్పు కోసం రాజకీయ విమర్శలు చేయడం, అధికారులపై అనవసరంగా ఆగ్రహం వ్యక్తం చేయడం మానుకోవాలని రైస్ హితవు పలికారు. ప్రజా సమస్యలపై వాస్తవాలను ప్రజల ముందుంచి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.కేసీఆర్ కుటుంబ రాజకీయ ప్రయాణం, గత పాలనలో తీసుకున్న నిర్ణయాలు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలు పరిస్థితిపై ప్రజల్లో ఉన్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని రైస్ ఉద్దీన్ అన్నారు. అవినీతి ఆరోపణలపై కూడా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు గతంలో ఇచ్చిన హామీల అమలు పరిస్థితిపై ప్రజలకు సమాధానం చెప్పాలి. దళిత ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు వంటి హామీలు ఏమయ్యాయో వివరించాలి. షుగర్ ఫ్యాక్టరీ ఎందుకు మూతపడింది? ఐదు రూపాయల భోజనం ఏమైంది? కాల్ సెంటర్ ఎందుకు మూసివేశారు? వీటన్నింటిపై సమాధానం చెప్పిన తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. అబద్ధపు ప్రచారం మానుకోకపోతే ప్రజలే తగిన సమాధానం చెబుతారు అని మహమ్మద్ రైస్ ఉద్దీన్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల సూరి, కౌన్సిలర్లు బత్తుల నరేష్, అజయ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ప్రణయ్, కాంగ్రెస్ నాయకులు బర్ల వంశీ, లవ్ కుమార్, మార్గం కిరణ్, శ్రీనివాసరావు, అందె మారుతి, వంగ వేణు, జాజాల రాజగోపాల్, కాసిఫ్, సైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో మహిళా నాయకుల భారీ ధర్నా

**-మహిళా ఎమ్మెల్యేలపై దాడి అమానుషం**
**-షాద్‌నగర్ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 9 :** బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిలపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం హుజురాబాద్లో అంబేద్కర్ కూడలి వద్ద బీఆర్ఎస్ మహిళా నాయకులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. మహిళా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు అని కూడా చూడకుండా వారిపై దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని మహిళానాయకులు మండిపడ్డారు. మహిళా ప్రజాప్రతినిధుల పట్ల ఇలాంటి దౌర్జన్యపూరిత వైఖరిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. కేసీఆర్ చావాలి అంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను మహిళా నాయకులు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేసిన కేసీఆర్ పట్ల ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌తో పాటు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేసి తమ నిరసనను తెలియజేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటంలో, బీఆర్ఎస్ నాయకులపై జరుగుతున్న దాడులు, అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా పోరాడటంలో బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని మహిళా నాయకులు స్పష్టం చేశారు. ఈ నిరసనలో బీఆర్ఎస్ మహిళా నాయకులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంఎల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి

**-స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ**
**-జిల్లా అధికార ప్రతినిధి సెగ్గెం రాజేశ్**

**చురకలు ప్రతినిధి,మంథని, సెప్టెంబర్ 9 :** తెలంగాణ శాసనసభ స్పీకర్, దళిత నేత గడ్డం ప్రసాద్ పై ఎంఎల్సీ తాతా మధు అసభ్య పదజాలంతో దూషించడం తీవ్రంగా ఖండించదగిన విషయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్‌లు అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలనివారు వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీ ఆర్ ఎస్ పార్టీ మొదటి నుంచి దళితుల పట్ల చులకన భావన ఉందని స్పీకర్‌ను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, దళితుల




ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న బిఆర్ఎస్ పార్టీ కి రాబోయే రోజుల్లో దళితులు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ పెంటరి రాజు,కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజయ్య,సీనియర్ నాయకులు పేరవేని లింగయ్య, జంబోజు సమ్మయ్య, తోకల మల్లేష్, ఎరుకల రమేష్,పెట్టం రామస్వామి, దోరగోర్ల శ్రీనివాసు,అక్కపాక సది, ఆకుల శ్రీనివాసు,మచ్చిక దేవేందర్, మంథని శ్రీనివాస్,నాంపల్లి సతీష్, జంజర్ల సైలేందర్,రాదారపు సతీష్, కాశిపేట రాములు,పెట్టం రామస్వామి, ఇందారపు అనిల్ పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు
# ఆటల్లోనూ రాణించాలి



**-మండల స్థాయి ఎస్.జి. ఎఫ్ క్రీడలు ప్రారంభం**
**-ఎంఈఓ శోభారాణి**

**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 09 :** వీణవంక మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం మండల స్థాయి ఎస్.జి.ఎఫ్ క్రీడలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారీ ఎస్.శోభారాణి హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని, ప్రతి విద్యార్థి,విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. మండలంలోని అన్ని పాఠశాలల నుంచి క్రీడా విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దాసారపు సరోజన,పాఠశాల హెచ్ఎం చంద్రమౌళి ,మండల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ చెక్ పవర్
# రద్దు చేయాలని సర్పంచుల వినతి




**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 09 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టరేట్‌లో ఉప సర్పంచ్‌లకు ఉన్న చెక్ పవర్‌ను రద్దు చేయాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచులు బుధవారం అదనపు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అందే సుభాష్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల అభివృద్ధి, పరిపాలనలో సర్పంచులపై ఉన్న బాధ్యతలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే విధంగా అధికారాలు ఉండాలని కోరారు. ఉప సర్పంచ్‌లకు ఉన్న చెక్ పవర్ వల్ల గ్రామపంచాయతీల పరిపాలనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని,దీనిని రద్దు చేసి సర్పంచులకుపూర్తి బాధ్యతలు అప్పగించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఆసరాగా ఉపయోగపడుతుంది



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 09 :** ప్రజల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఆసరాగా ఉపయోగపడుతుందని ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బాధితులు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని సీనియర్ జర్నలిస్టు ఎదురుగట్ల ముత్తయ్య గౌడుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం ఆనందంతో పాటు 14మంది లబ్ధిదారులకు పార్టీలకు అతీతంగా 3లక్షల 84వేల రూపాయల చెక్కులను కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు కలిసి బుధవారం నంది విగ్రహం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏ ఎం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేవూరి రవీందర్ రెడ్డి బండారి బాల్రెడ్డి నంది కిషన్ గంట బుచ్చ గౌడు,రాములు పందిళ్ల శ్రీనివాస్ గౌడ్, రేసు శంకర్, ఇమామ్ బాయ్, గంట అంజా గౌడ్ బి పేట రాజ్‌కుమార్ దొంతి రాజేందర్ రెడ్డి కస్తూరి ప్రవీణ్ రెడ్డి సిరిపురం నరేందర్ సత్యనారాయణ వడ్నాల వెంకటేష్ తదితరులు పాల్గొని చెప్పులను పంపిణీ చేశారు.

# దేవాదాయ శాఖ కమీషనర్‌ను కలిసిన బిజెపి నాయకులు



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 09 :** ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని దేవాదాయ భూముల వివరాలను తెలుసుకునుటకు భారతీయ జనతా పార్టీ నాయకులు కరీంనగర్ దేవాదాయ కమిషనర్ శ్రీమతి సుప్రియ గారికి కలిసి ఎల్లారెడ్డిపేట గ్రామంలోని దేవాలయాలు 1) కేశవ పెరమండ్ల ఆలయం 2) రావిచెట్టు హనుమాన్ ఆలయం 3) శ్రీ రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి ఆలయ భూముల వివరాలు తెలుపమని శ్రీమతి గౌరవ కమిషనర్ దేవాదాయ శాఖ కరీంనగర్ సుప్రియ మేడం గారిని వినతి పత్రం ఇవ్వడం జరిగింది వారు స్పందిస్తూ తప్పకుండా దేవాలయ భూముల వివరాలు తెలియజేస్తానని బిజెపి నాయకులకు జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మరియు వార్డ్ సభ్యులు మాలోత్ కిరణ్ నాయక్ మండల ఉపాధ్యక్షులు నేవురి శ్రీనివాస్ రెడ్డిలకు చెప్పారు.

# బాధిత కుటుంబాలను పరామర్శ



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 09 :** వీణవంక మండల కేంద్రానికి చెందిన గూడ జగదీశ్వర శర్మ కుమార్తె ఇటీవల మృతి చెందడంతో, వారి కుటుంబాన్ని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.?అనంతరం, ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన నర్సింగపూర్ గ్రామానికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మడుగూరి సమ్మిరెడ్డిని కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలలో బీజేపీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి సీహెచ్ నరసింహా రాజు, ఉడుత కుమార్,పర్లపల్లి స్వామి, దాట్ల వీరస్వామి, అయిత రాంబాబు,అమృత ప్రభాకర్,అప్పని కొమురయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

-పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ




**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, సెప్టెంబర్ 09 :** శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొని, కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..కాళోజీ తన రచనలు, కవిత్వం ద్వారా సామాజిక పరిస్థితులను ప్రతిబింబిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారన్నారు.తెలంగాణ భాష,యాస,సంస్కృతిపై కాళోజీకి ఉన్న అభిమానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాస చారి,ఏడీ మైన్స్ క్రాంతి కుమార్,డీవైఎస్ఓ రాందాస్,పరిశ్రమల శాఖ జీఎం హన్మంతు,జిల్లా వైద్యాధికారి ఏంజెలా అల్ఫ్రెడ్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న,కలెక్టరేట్ పర్యవేక్షకులు ఉమారాణి, వైశాలి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన హుజురాబాద్ మండల ఎస్‌జిఎఫ్ క్రీడలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 9 :** హుజురాబాద్ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14, అండర్ 17 బాల బాలికల క్రీడా పోటీలు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం ప్రారంభమయ్యాయి. హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆర్ సుహాసిని క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు.బిఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, సముద్ర కెరటాలను స్ఫూర్తిగా తీసుకొని పడిపోయినప్పటికీ లేచే ప్రయత్నం చేయాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో మానసిక శారీరక వికాసం కలుగుతుందని ఉద్భోదించారు. మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడలను విజయవంతం చేయాలని సూచించారు. ఎస్ జీ ఎఫ్ మండల కార్యదర్శి చిరుత శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడోత్సవాలు మూడు రోజులపాటు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి, జడ్పీహెచ్ఎస్ బాలికల ప్రధానోపాధ్యాయులు బి. తిరుమల, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు కోయాల్కర్ భారతి బాలాజీ, ఇల్లందుల సమ్మయ్య, సందమాళ్ళ పుణ్య బాబు, మ్యాకల స్వరూప తిరుపతి టి జీ పేటగౌరవ అధ్యక్షులు సొల్లు సారయ్య, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్ హాకీ ఆసోసియేషన్ కార్యదర్శి బోడిగ తిరుపతి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పీడీ, పీఈటీలు రేణుక, దూడ సత్యనందం, పి రాజు, భాగ్య లక్ష్మి, కవిత, అనిల్, సాయి, వెంకటేష్ పాల్గొన్నారు. పోటీలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల నుండి 200మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగుల బదిలీలు చేపట్టండి

**-ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**



**చురకలు విలేఖరి,కరీంనగర్, సెప్టెంబర్, 09 :** హైదరాబాద్లో బుధవారం జరిగిన తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావు కు తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు జి ప్రభాకర్, పి ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో కలిసి వాణిజ్య పన్నుల శాఖలో అన్ని క్యాడర్లలో డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ ఏర్పాటు చేసి త్వరగా, ప్రమోషన్లు కల్పించాలని కోరినారు అలాగే వాణిజ్య పన్నుల జాయింట్ కమిషనర్ మరియు సి టి ఓ కార్యాలయాలలో కొత్త కంప్యూటర్లు ఫర్నిచర్ మరియు ప్రింటర్స్ స్టేషనరీ అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని దాదాపు కొన్ని సంవత్సరాల నుండి బదిలీలు లేక చాలామంది మానసికంగా ఆందోళన చెందుతున్నారు ఇంకా ఎప్పుడు మా బదిలీలు అవుతాయని సీనియర్ అసిస్టెంట్లు ఏ సి టి ఓ మరియు డి సి టి ఓ సీటీవోలు ఎదురుచూస్తున్నారు కనుక వెంటనే చొరవ తీసుకొని ఉద్యోగుల బదిలీలను చేపట్టాలని రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావు కు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కలిసి తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిప్రెసెంటేషన అందించటం జరిగింది ఈ సందర్భంగా వాణిజ్య పనుల మరియు ఎక్సైజ్ శాఖ రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావు ఉద్యోగ సంఘ నాయకులకు హామీ ఇచ్చారు తొందరలో బదిలీలు చేపడుతాం ప్రమోషన్ల కొరకు డిపిసి ఏర్పాటు చేస్తాను అన్ని రకాల రాష్ట్రమంతటా వాణిజ్య పనుల శాఖ కార్యాలయాలకు సంబంధించిన ఫర్నిచర్ కంప్యూటర్స్ అన్ని రకాల స్టేషనరీ వెంటనే దించడానికి టెండర్లు కూడా పిలవడం జరిగిందని ఆయన మనకు తెలిపారు తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ మరియు తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటివరకు వాణిజ్య పనుల శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించటంలో ఎంతో కృషి చేస్తున్న ఎం రఘునందన్ రావు కు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు రాష్ట్రంలో పనిచేస్తున్న వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగులు ఎంతో సంతోషముతో ఉన్నారని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు.

# నిర్మల్ రాజకీయాల్లో యువ నాయకుడి అరంగేట్రం



**-నిర్మల్ రాజకీయాల్లో యువ నాయకత్వానికి నాంది.. కొత్త రాజకీయ అధ్యాయానికి శ్రీకారం**

**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్, 09 :** రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఒక విషయం.. ప్రజల మనసుల్లో స్థానం సంపాదించడం మరో విషయం.అయితే సేవా భావం, యువతకు అండగా నిలవాలనే సంకల్పం,ప్రజా సమస్యలపై స్పందించే తత్వంతో ముందుకు వస్తున్న ఓ యువ నాయకుడి రాజకీయ అరంగేట్రం ఇప్పుడు నిర్మల్ జిల్లా రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఏళ్ల తరబడి రాజకీయాల్లో ఉన్న నాయకుల మధ్య ఒక యువ నాయకుడు తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలనే ప్రయత్నం చేయడం సాధారణ విషయం కాదు.అందుకు ప్రజల్లో నమ్మకం, కార్యకర్తల్లో విశ్వాసం,యువతలో ఉత్సాహం,సమస్యలపై స్పష్టమైన అవగాహన అవసరం.ఈ అంశాలనే తన రాజకీయ ప్రయాణానికి బలంగా చేసుకుని ముందుకు సాగాలనే లక్ష్యంతో యువ నాయకత్వం తెరపైకి వస్తున్నట్లు ఈ కథనం చెబుతోంది.ముఖ్యంగా యువతే భవిష్యత్తు.యువతకు అవకాశాలు రావాలి.ప్రజల సమస్యలకు రాజకీయ ప్రాధాన్యత దక్కాలి అనే ఆలోచనతో కొత్త తరహా రాజకీయాలకు బాటలు వేయాలనే ప్రయత్నం ఆసక్తిని కలిగిస్తోంది.కేవలం పదవుల కోసం కాకుండా,ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పోరాడే నాయకత్వమే తన లక్ష్యంగా ఉండాలని భావించే యువతకు ఇది ఒక కొత్త ఆశగా మారే అవకాశం ఉంది.నిర్మల్ రాజకీయాల్లో ఇప్పటికే అనేక మంది నాయకులు తమదైన ముద్ర వేసుకు న్నప్పటికీ..కొత్త తరం నాయకత్వం ఎంట్రీ ఇవ్వడం రాజకీయ వాతావరణాన్ని మరింత ఆసక్తికరంగా మార్చుతోంది.ముఖ్యంగా యువతను ఏకం చేయగలిగితే, గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజలతో నిరంతరం మమేకమైతే..ఈ రాజకీయ ప్రయాణం భవిష్యత్తులో మరింత బలమైన శక్తిగా ఎదిగే అవకాశం ఉంది. రాజకీయాల్లోకి వస్తున్న ప్రతి యువకుడు ఒక నాయకుడు కాలేడు..కానీ ప్రజల కోసం నిలబడే ధైర్యం, సమస్యల కోసం పోరాడే పట్టుదల, అందరినీ కలుపుకుని వెళ్లే స్వభావం ఉన్న వ్యక్తి మాత్రం నాయకుడిగా ఎదగగలడు. అందుకే ఈ యువ నాయకుడి రాజకీయ ప్రవేశం ఇప్పుడు కేవలం ఒక వ్యక్తి ఎంట్రీగా కాకుండా..

**"నిర్మల్ రాజకీయాల్లో కొత్త తరం అడుగుల ప్రారంభమా?"**

అనే చర్చకు దారితీస్తోంది. రాబోయే రోజుల్లో ప్రజలతో ఆయనకు ఏర్పడే అనుబంధం,యువత నుంచి లభించే మద్దతు,ప్రజా సమస్యలపై ఆయన తీసుకునే వైఖరి.నిర్మల్ రాజకీయాల్లో ఆయన స్థానం ఏ స్థాయికి చేరుతుందో నిర్ణయించ బోతున్నాయి. యువత ముందుకు వస్తే రాజకీయాల్లో మార్పు తప్పదు.ఆ యువతకు నాయకత్వం దొరికితే ఆ మార్పు మరింత వేగంగా జరుగుతుంది. నిర్మల్ పాలిటిక్స్‌లో ఈ యువ 'తుఫాన్' ఎటువైపు దూసుకెళ్తుందో వేచి చూడాలి.

# కాళోజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**-ఎస్పీ జానకి షర్మిల**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్, 09 :** కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ.జానకి షర్మిల తెలంగాణ ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా ఉద్యమాల గొంతుక కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ.జానకి షర్మిల కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల సమస్యలను తన రచనలు, కవిత్వం ద్వారా సమాజానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో, సామాజిక విలువలను పెంపొందించడంలో కాళోజీ సాహిత్యం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. కాళోజీ రచనలు ప్రజల్లో ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసి, అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యాన్ని కల్పించాయని ఎస్పీ గారు అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యత, సమాజం పట్ల నిబద్ధత వంటి కాళోజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కాళోజీ నారాయణరావు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన పోలీస్ సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఓ యూనస్ అలీ, ఎస్బీ సీఐ మల్లేష్, ఆర్ఐలు రామ్ నిరంజన్, శేఖర్, శ్రీపాల్, ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల తయారీ దారులు విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలి

**-విద్యుత్ శాఖ డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 09 :** వినాయక విగ్రహాల తయారీ దారులు విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలని విద్యుత్ శాఖ డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్ అన్నారు. బుధవారం కోరుట్ల పట్టణంలో వినాయక విగ్రహాలు తయారీ దారులతో మాట్లా డిన డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్ మా ట్లాడుతూ వినాయక



విగ్రహాలు తయారీ దారులు ఖచ్చితంగా విద్యుత్ భద్రతా సూచనలు పాటించాలని, విగ్రహాలు తరలింపులో విద్యుత్ లైన్ల దగ్గర భద్రతా పాటించి, స్థానిక విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని, అవసరమైన చోట ఖచ్చితంగా 1912 కు సంప్రదిస్తే అక్కడి అధికారుల నెంబర్లు తెలుపాలని ఆయన సూచించారు. తయారీ దారుల తో విగ్రహాలు ఎత్తు ఎక్కువ ఉండటం వల్ల ప్రమాదాలు జరిగి ఇబ్బంది పడవద్దని సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తక్కువ ఎత్తు లో విగ్రహాలు తయారికి సహకరిం చాలని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు బి. అశోక్, మధుసూదన్, రఘుపతి, శ్యామ్, సిబ్బంది ఉన్నారు.

## ప్రజాకవి కాళోజీకి ఘన నివాళ్లు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 9:** ప్రజాకవి కాళోజీ నారా యణరావు జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి అదనపు ఎస్పీ చేతన్ నితిన్, పోలీస్ అధికారులు, సిబ్బం ది పూలమాలలు వేసి నివాళు లర్పించా రు. ఆయన సాహిత్య సేవలను, ప్రజా సమస్యలపై తన




రచనల ద్వారా కల్పిం చిన చైతన్యాన్ని వారు స్మరించుకున్నారు. ఆయన రచనలు సమాజంలో చైతన్యం తీసుకు రావడంలో ఎప్పటికీ స్ఫూర్తిదాయ కంగా నిలుస్తాయని, కాళోజీ ఆశయాల ను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరిం త మెరుగైన సేవలు అందించేం దుకు పోలీ సు అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని అదనపు ఎస్పీ సూచించారు.ఏవో శ్రీని వా స్, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, వేణు, సైదులు, శ్రీధర్, ఎస్ఐలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్, ఎమ్మెల్యే శంకరయ్యలపై కేసు నమోదు చేయాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 9 :** కేసీఆర్ చావును కోరుతూ దప్పు కొట్టిన షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్యతో పాటు నేరాన్ని ప్రోత్సహించిన సీఎం రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని కోరుతూ జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత సురేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కార్యకర్తలతో కలిసి ఫిర్యాదు అందజేశారు. ఈ



సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధకుడు కేసీఆర్ భౌతికంగా కీడు జరగాలని కోరడం నేరపూరిత చర్య అని, పార్టీపరంగా భిన్నాభిప్రాయాలున్నా చావు దప్పు కొడతామనడం క్షమించరాని నేరమని అన్నారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటారని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా విచారణ చేపట్టాలని కోరారు. అసెంబ్లీలో ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నల్ల దుస్తులతో నిరసనకు వెళ్తున్న మహిళా ఎమ్మెల్యే లను అడ్డుకున్నారని, బీజేపీ ప్లకార్డులు ప్రదర్శిస్తే చర్యలు లేవని విమర్శించారు. దావ వసంత మాట్లాడుతూ కేసీఆర్ చావు దప్పు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండి స్తున్నామని, పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయకపోవడం దారుణ మని, ఎమ్మెల్యే శంకరయ్యను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ పటంలో తెలంగాణకు గుర్తింపు తెచ్చిన కేసీఆర్ పై ఈగ వాలినా సహించబోమని హెచ్చరించారు.

## గణేష్ పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులకు సహకరించాలి

**ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎంఏ రఫీ**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెం బర్ 09 :** గణేష్ పండుగ సందర్భంగా శాం తి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కోరుట్ల పోలీసులకు సహకరిం చాలని ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ రఫీ కోరారు. బుధవారం కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అద్దూరి రా ములు అధ్యక్షతన నిర్వహించిన శాంతి కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడారు. కోరుట్ల పట్ట ణం ఎప్పటి నుంచో శాంతియుత నగరం గా ఉందని, ప్రజలు అన్ని పండుగలను



పరస్పరం గౌరవించు కుంటూ కలిసి మెలిసి జరుపుకుంటు న్నారని రఫీ అన్నా రు. గణేష్ మండపా లను ఏర్పాటు చేసే సమయంలో ఇరుకైన రోడ్లు సందుల్లో ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బం దులు కలగకుండా నిర్వాహకులు జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించారు. అర్ధరాత్రి వరకు మైక్‌లలో పాటలు పెట్ట కుండా ఇతర వర్గాల మనోభావాలను గౌరవిస్తూ భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించా లని కోరారు. చిన్నచిన్న సమస్యలను పెద్దవిగా చేయ కుండా ఇరువర్గాల పెద్దలు అక్కడికక్కడే పరిష్కరించుకోవాలని ఏ సమస్య తలెత్తి నా వెంటనే పోలీసులకు సమాచారం అందించి శాంతిభద్రతలను కాపాడేందు కు సహక రించాలని రఫీ కోరారు. ఈ సమావేశంలో ఈద్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అస్రార్, సీనియర్ జ ర్నలిస్టు మహమ్మద్ అన్వర్ సిద్ధిఖీ, మున్సి పల్ కౌన్సిలర్లు సొగరాభి, మహమ్మద్ వసీం, మహమ్మద్ మొహసిన్, మహ మ్మద్ అ బ్దుల్ రహీం, రిజ్వాన్ పాషా, మాజీ కౌన్సిలర్లు ముజఫర్ సాజు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద ప్రమాదాలు జరుగుకుండ జాగ్రత్తలు తీసుకోవాలి

**-ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలి**

**జగిత్యాల డిఎస్పీ పురుషోత్తం రెడ్డి**



**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 9:** వినాయక మండపాల వద్ద ప్రమాదాలు జరుగుకుండ జగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల డిఎస్పీ పురుషోత్తం రెడ్డి అన్నారు. బుధవారం రాయికల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో గణేష్ మండపాల నిర్వాహకులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ వినాయక మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం పొందుపరచాలి.భద్రత,బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. వినాయక ఉత్సవాల నిర్వాహకులు వినాయక ప్రతిమలను ఏర్పాటు చేయు సమాచారం ముందస్తుగా పోలీసులకు అందించాలన్నారు. మండపాల ఏర్పాటుతో ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.విద్యుత్ శాఖ అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే తెలిపారు.మండపల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు తో పాటు 24 గంటలు 4గురు వాలంటరీ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో షెడ్డు నిర్మాణం మంచి నాణ్యతతో ఏర్పాటు,షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తతో, మంటలు ఆర్పే డ్రమ్ముల్లో నీరు, ఇసుకను ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద, శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డీజే లను ఏర్పాటు చేరాదని తెలిపారు.విద్యాసంస్థలకు,హాస్పిటల్స్ కు,ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు,చిన్న పిల్లలకు మహిళకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో మాత్రమే ఏర్పాటు తెలిపారు.మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలని అందరూ సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించుకోవాలని అన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం,ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు,పాటలు ఏర్పాటు చేయడం,ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పూర్తిగ నిషేధం అన్నారు. ప్రమాదాలు గొడవలు జరిగినప్పుడు తక్షణమే స్థానిక పోలీసులకు సమాచారం అందించి సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రురల్ సిఐ సుధాకర్, ఎస్సై సుధీర్ రావు,యువజన సంఘాల నాయకులు,పొలిసు సిబ్బంది,యువత తదితరులు పాల్గొన్నారు.

## నూతన పల్సర్ వాహనాలను ప్రారంభించిన చైర్‌పర్సన్, సీఐ



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 09 :-** కోరుట్ల పట్ట ణంలోని కనకప్రియ మోటార్స్ బజాజ్ షోరూంలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన పల్సర్ ద్విచక్ర వాహనాలను బుధవా రం కోరుట్ల మున్సిపల్ చైర్‌ప ర్సన్ తిరుమల వసంత గంగాధర్, కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కనకప్రియ మోటార్స్ నిర్వాహకులు మచ్చ రాము కొత్త మోడళ్ల ద్విచక్ర వాహనాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తూ వినియోగదారుల ఆదరణ పొందుతున్నారని అన్నారు. ప్రజల అవసరాలు, అభిరుచులకు అనుగుణంగా వాహనాలను అందిస్తూ సేవలందిస్తున్న నిర్వాహకులను వారు అభినందించారు. కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, మహమ్మద్ వసీం, టేకుల నరేష్, మహమ్మద్ నయీం, మధు, ఎంచేరి సత్యనారాయణ, చిటివెల్లి రంజిత్, రువు దయానంద్, వాసాల శివకుమార్, బండ్ల రవి, ఆడెపు నరేష్, శ్రీరామ్ ఫైనాన్స్ రాజేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ,గణేష్ ఉత్సవాల పటిష్ట భద్రతపై ప్రత్యేక దృష్టి



**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్,09 :** నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ.జానకి షర్మిల ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలో నమోదైన నేరాలు,దర్యాప్తులో ఉన్న కేసులు,దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి, శాంతిభద్రతల పరిస్థితి,పోలీస్ స్టేషన్ల పనితీరు తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో ముందస్తు చర్యలు కీలకమని తెలిపారు. ప్రతి అధికారి తమ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, నేరప్రవృత్తి కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందించి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను వర్గీకరించి,దర్యాప్తులో ఉన్న లోపాలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో కేసుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని, అనవసరంగా కేసులను పెండింగ్‌లో ఉంచరాదని స్పష్టం చేశారు.పోలీస్ స్టేషన్లలోని మాన్యువల్ రికార్డులు, సి.సి.టి.ఎన్.ఎస్.లో నమోదైన వివరాలు పరస్పరం అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కేసుల నమోదు,దర్యాప్తు పురోగతి,సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.రౌడీషీటర్లు,గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు,నేరాలకు పాల్పడేఅవకాశం ఉన్న అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగించాలని ఎస్పీ సూచించారు. అవసరమైన సందర్భాల్లో ముందస్తు చర్యలు చేపట్టి నేరాలను అరికట్టాలని ఆదేశించారు.ఇళ్ల దొంగతనాలు, వాహన చోరీలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.రాత్రి వేళల్లో గస్తీనిపెంచడంతో పాటు,అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, క్లూస్ టీమ్, సాంకేతిక ఆధారాలను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. ఆన్‌లైన్ సైబర్ మోసాలపై ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించడం లేదా ఎన్సి ఆర్పీ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించుకునే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ నెంబర్ ప్లేట్లు, నెంబర్ ప్లేట్ మార్పులు,అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని తెలిపారు. నిర్మల్ జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా,సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ సమగ్ర భద్రతా చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ తెలిపారు.గణేష్ మండపాల నిర్వాహకులు మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిర్వాహకులు,కమిటీ సభ్యుల వివరాలు, గణేష్ విగ్రహం,ఊరేగింపు,నిమజ్జన వాహనాలు తదితర వివరాలను ముందస్తుగా తెలంగాణ పోలీస్ అధికారిక ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మండపాల వివరాలు ముందుగానే అందుబాటులో ఉండటం ద్వారా ప్రాంతాల వారీగా పోలీస్ బందోబస్తు,ట్రాఫిక్ నియంత్రణ, ఊరేగింపు మార్గాల నిర్ణయం, నిమజ్జన ఏర్పాట్లు, అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్పందన వంటి అంశాలను మరింత సమర్థవంతంగా ప్రణాళిక చేసుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజలకుఎలాంటి అసౌకర్యం కలగకుండా,శాంతిభద్రతలకు విఘాతం లేకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తూ,తమ వివరాలను ముందస్తుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.ఉత్సవాలను శాంతియుతంగా,సురక్షితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్‌శాఖ సూచనలు,నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ.జానకిషర్మిల విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఏఓ యూనస్ అలీ, ఇన్‌స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, కృష్ణ, రవీందర్ నాయక్, సమ్మయ్య, సాయి కుమార్, దీపక్,ఆర్ఐ అడ్మిన్ రామ్ నిరంజన్, శేఖర్,అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదామును పర్యవేక్షించిన అఖిలపక్ష నాయకులు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్,09 :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధ్యక్షతన జిల్లా అదనపు కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల అఖిలపక్ష నాయకులు, సంబంధిత అధికారులు కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాల భద్రతా ఏర్పాట్లు, రికార్డులు, నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈవీఎంలు, వీవీప్యాట్‌లను భద్రంగా సంరక్షిస్తున్న తీరును అధికారులు అఖిలపక్ష నాయకులకు వివరించారు.ఈవీఎంలు, వీవీప్యాట్‌ల భద్రత విషయంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంద్రత్.రమేష్, బీజేపీ నాయకులు శ్రావణ్ రెడ్డి, టీడీపీ నాయకులు సిరికొండ.రమేష్, ఎంఐఎం నాయకులు ముజాహిద్, మజర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# భైంసా గ్రీవెన్స్ డేలో ప్రజల ఫిర్యాదులపై ఎస్పీ ప్రత్యేక దృష్టి




**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్, 09 :** నిర్మల్ జిల్లా ఎస్పీ.జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఎస్పీ ఓర్పుగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుదారుల సమక్షంలోనే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి, ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన నిబంధనల ప్రకారం విచారణ చేపట్టి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రీవెన్స్ డేకు వచ్చిన కుటుంబ వివాదాలకు సంబంధించి షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పరస్పర అవగాహన కల్పిస్తూ కుటుంబ సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. భైంసాలోనే కౌన్సిలింగ్ సదుపాయం కల్పించడం పట్ల బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ ఫిర్యాదులపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు. గత గ్రీవెన్స్ డే కార్యక్రమాల్లో అందిన ఫిర్యాదుల పరిష్కార స్థితిని ఎస్పీ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు గ్రీవెన్స్ డే కార్యక్రమం ఒక సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని ఎస్పీ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

# జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-రాజీ మార్గం రాజమార్గం**
**-చిన్న కేసులతో సమయం, డబ్బు వృథా చేసుకోవద్దు**
**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 09 :** రాజన్న సిరిసిల్ల జిల్లా, ఈ నెల 12వతేదీన నిర్వహించనున్న జాతీయ మెగాలోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సూచించారు.రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు,కుటుంబపరమైన నిర్వాహణ కేసులు,వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు,బ్యాంకు రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం కేసులు,చెక్ బౌన్స్ కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టీ కేసులు తదితర రాజీ పడదగిన కేసులను లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు."రాజీ మార్గం రాజమార్గం" అని పేర్కొన్న ఎస్పీ..చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకొని విలువైన సమయాన్ని,డబ్బును వృథా చేసుకోవద్దని సూచించారు.న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాజీ పడదగిన కేసులను పోలీసులు గుర్తించి,సంబంధిత ఇరువర్గాల కక్షిదారులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, ఇతర పోలీసు సిబ్బంది కూడా కక్షిదారులకు లోక్ అదాలత్ ప్రయోజనాలపై అవగాహన కల్పించి,పరస్పర అంగీకారంతో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం, సమయం మరియు ఖర్చు ఆదా అవుతుందని ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.

# నేడు హుజురాబాద్లో గద్దర్ మూడో వర్ధంతి సభ




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 9 :** నేడు (గురువారం) హుజురాబాద్‌లో జరిగే ప్రజా యుద్ధ నౌక గద్దర్ మూడో వర్ధంతి సభను విజయవంతం చేయాలని తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శనిగరపు బాబ్జి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాటలతో ప్రజలను ఉద్యమోన్ముఖులను చేసిన ఘనత గద్దర్‌కే దక్కుతుందన్నారు. గద్దర్ భౌతికంగా లేకపోయినా, పీడిత ప్రజలు ఉన్నంతకాలం ఆయన జ్ఞాపకాలు,పాటలు ప్రజల గుండెల్లో నిలిచే ఉంటాయని అన్నారు.గద్దర్ వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ చింతకింది కాశీం, జననాట్యమండలి వ్యవస్థాపక సభ్యులు కామ్రేడ్ సంజీవ్ హాజరవుతున్నట్లు తెలిపారు. వారితో పాటు స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్‌బాబు,సీనియర్ జర్నలిస్ట్ ఆవునూరు సమ్మయ్య, సీనియర్ న్యాయవాది ముక్కెర రాజు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్,మానవ హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య,ప్రజా నాస్తిక సమాజం జాతీయ అధ్యక్షుడు జీడి సారయ్య,ప్రొఫెసర్ బోరగాల రాజమోహన్ తదితరులు పాల్గొంటారని వివరించారు.ఈ కార్యక్రమానికి రైతులు, విద్యార్థులు,మేధావులు,ప్రజాస్వామ్య వాదులు,ఉద్యమకారులు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని బాబ్జి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కళాకారులు వడ్లకొండ అనిల్ కుమార్, పుల్ల వెంకన్న,రావుల తిరుపతి, ఎర్ర సురేష్,మేకల నవీన్,కడారి రాజకుమార్ ,బోడ వినోద్,ఆవునూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.